ప్రతి అక్షరం - ప్రజల కోసం

# రోమింగ్ న్యూస్

తెలుగు దినపత్రిక

యాదాద్రి భువనగిరి

పేజీలు : 5
సంపుటి : 3
సంచిక : 130

సోమవారం 11 నవంబర్ 2024 | చీఫ్ ఎడిటర్ : గొట్టిపర్తి భాస్కర్ | HYDERABAD, KARIMNAGAR, KHAMMAM, NALGONDA, NIZAMABAD, WARANGAL, MAHABUBNAGAR.RANGAREDDY, MEDAK, ADILABAD


## పోరాడి ఓడిన భారత్

స్వల్ప లక్ష్యాన్ని ఛేదించిన దక్షిణాఫ్రికా..



04




03

## బాలికపై బావ లైంగికదాడి

నల్లగొండ జిల్లాలో దారుణం

ఆలస్యంగా వెలుగులోకి ఘటన



03

## జూబ్లీహిల్స్‌లో భారీ పేలుడు

- పలువురికి తీవ్ర గాయాలు
- హెూటల్‌లోని రిఫ్రిజిరేటర్ కంప్రెషర్‌పేలడంతో ప్రమాదం
- పక్కనున్న బస్తీలోని ఆరు ఇండ్లు ధ్వంసం



03

## కాసిపేటలో పులుల సంచారం

అటవీ ప్రాంతంలో పాదముద్రల దర్శనం

ధ్రువీకరించిన అటవీశాఖ అధికారులు



## అభివృద్ధికి అడ్డుపడొద్దు



# చరిత్రహీనులుగా మిగులొద్దు

### ప్రాజెక్టులు పూర్తి చేసుకోకపోతే చరిత్ర క్షమించదు

### పాలమూరు కృతజ్ఞతను కేసీఆర్ మర్చిపోవద్దు

**నాపై కోపముంటే, నను సాధించండి**

- పాలమూరు జోలికి వస్తే ఊరుకునేది లేదు
- కుట్రలు చేస్తే ప్రజల చమటల్లో కొట్టుకపోతరు
- కురుమూర్తి, మన్యంకొండను అభివృద్ధి చేస్తాం
- మహబూబ్‌నగర్ జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి

మహబూబ్‌నగర్, రోమింగ్ న్యూస్ : పాలమూరును అభివృద్ధి చేద్దామని, వలసలను ఆపాలని ప్రయత్నిస్తుంటే.. ఆరోపణలతో చిల్లర రాజకీయాలు చేయాలని చూస్తున్నారని ప్రతిపక్షాలపై సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. పాలమూరుకు అన్యాయం జరిగిందని.. ఈ ప్రాంతానికి చెందిన తాను తెలంగాణ ముఖ్యమంత్రి అయ్యానని.. ఈ జిల్లాకు నిధులు కేటాయించి, ప్రాజెక్టులు పూర్తి చేసుకోకపోతే చరిత్ర తనను క్షమించదని అన్నారు. పాలమూరు

మిగతా 2 లో

# ఐక్యంగా ఉంటేనే సురక్షితం

### జార్ఖండ్ ఎన్నికల ప్రచారంలో నినదించిన మోడీ

### కాంగ్రెస్ దాని మిత్రపక్షాలపై విమర్శలు



**రాజకీయాల్లో లబ్ధి పొందేందుకు ఒక కులాన్ని మరో కులంపైకి కాంగ్రెస్ ఉసిగొల్పుతోందని ప్రధాని నరేంద్రమోడీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓబీసీలను విభజించాలని కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు భావిస్తున్నాయని ఆయన అన్నారు. జార్ఖండ్‌లోని బొకారోలో జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని ప్రసంగించారు. 'ఏక్ రహేంగే తో సేఫ్ రహేంగే' అనే నినాదాన్ని ఉపయోగించారు. 'మనమంతా ఒకటిగా ఉంటేనే సురక్షితంగా ఉంటాం' అని నినదించారు.**

హైదరాబాద్, రోమింగ్ న్యూస్ : 90వ దశకంలో ఓబీసీ సామాజిక వర్గానికి రిజర్వేషన్లు కల్పించిన తర్వాత కాంగ్రెస్ ఇప్పటి వరకు లోక్‌సభ ఎన్నికల్లో 250 సీట్లను దాటలేదని, కాబట్టి కాంగ్రెస్ ఓబీసీ కమ్యూనిటీని విచ్ఛిన్నం చేయాలని, అనేక కులాలను విభజించాలని కోరుకుంటోందని ప్రధాని ఆరోపించారు. ఓబీసీల ఐక్యత దేశాన్ని బలోపేతం చేసిందని అన్నారు. కాంగ్రెస్, జేఎంఎం

మిగతా 2 లో



# హామీల అమలులో ప్రభుత్వం విఫలం

### బీసీ డిక్లరేషన్ హామీ ఏమైంది

- కులగణన పేరుతో అధికారులను
- బలిపశువులను చేస్తున్నారు
- కాంగ్రెస్ ఎమ్మెల్యేలను నిలదీయండి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**కులగణన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులను బలిపశువులను చేస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్ అయ్యారు. హన్మకొండ జిల్లా బీఆర్ఏస్ పార్టీ కార్యాలయంలో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. వరంగల్‌లో స్వాగతం పలికిన జిల్లా కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.**

హైదరాబాద్, రోమింగ్ న్యూస్ : గత ఏడాది సరిగ్గా ఇదే రోజు కామారెడ్డి సభలో బీసీ డిక్లరేషన్ ప్రకటించి ఏడాది పూర్తయిందని, బీసీ డిక్లరేషన్ హామీలు ఏమయ్యాయి ఒక్కటైనా హామీ చేసిందా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన అన్నారు. చేతి

మిగతా 2 లో

# బిల్లులు రాక కాంట్రాక్టర్ల ఇబ్బందులు

### కొత్త టెండర్లు తీసుకునే పరిస్థితి లేదు

### కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



హైదరాబాద్, రోమింగ్ న్యూస్ : నగరంలో కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వని కారణంగా కొత్త టెండర్లు తీసుకునే పరిస్థితి లేదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. తనాంపల్లి నియోజకవర్గం మల్లేపల్లి డివిజన్‌లోని డి-క్లాస్‌లో కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించిన అనంతరం ఆసిఫ్‌నగర్ డివిజన్‌లోని దయాబాగ్‌లో జీం01 కమ్యూనిటీ హాల్ ప్రారంభించారు. అనంతరం

మిగతా 2 లో

# ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించండి

### పెట్టుబడిదారుల నుంచి జార్ఖండ్‌ను రక్షించండి

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



రోమింగ్ న్యూస్, జార్ఖండ్ : అదానీ, అంబానీ వంటి క్రోనీ క్యా పిటలిస్ట్ నుంచి జార్ఖండ్‌కు విముక్తి కల్పిం చాలని, ఇండియా కూటమి అభ్య ర్థులను తాజా ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించి ప్రజాస్వామ్యా న్ని కాపాడాలని ఎఐసిసి సీనియర్ పరిశీలకుడు, స్టార్ క్యాంపెయినర్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మ ల్లు అన్నారు. ఆదివారం జార్ఖండ్ రాష్ట్రం రాంఘర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ మీటింగ్‌లో పెద్ద సంఖ్యలో పాల్గొన్న నాయ కులు, కార్యకర్తలకు ఆయన దిశా నిర్దేశం చేశారు. చిత్తార్పూర్ సీ,డీ బ్లాక్ రాజరప్ప బహిరంగ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సంద ర్భంగా జార్ఖండ్ ప్రజల పోరాట స్ఫూర్తిని కొనియాడారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

మిగతా 2 లో

# పరిశ్రమల స్థాపనకు తెలంగాణ అనుకూలం

### ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

### కౌలాలంపూర్‌లో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు



హైదరాబాద్, రోమింగ్ న్యూస్ : తెలంగాణలో పరిశ్రమల స్థాపనకు అనుకూల వాతావరణం ఏర్పడిందని, అది దేశంలో ఎక్కడా లేనంత సులభతర వాణిజ్య విధానాల ద్వారా సాధ్యమైందని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. మలేషియా రాష్ట్రం కౌలాలంపూర్‌లో ఆదివారం జరిగిన తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో పాల్గొనడం ద్వారా, మలేషియా పారిశ్రామిక వేత్తలతో సమావేశం ఏర్పాటు చేసిన శ్రీధర్ బాబు, తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి


మిగతా 2 లో

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
సోమవారం
11 నవంబర్
2024





# అభివృద్ధికి అడ్డుపడొద్దు చరిత్రహీనులుగా మిగులొద్దు



**మొదటి పేజీ తరువాయి**

అభివృద్ధిని అడ్డుకోవద్దని కోరారు. తనపై రాజకీయంగా కోపం ఉంటే ఇంకో రకంగా రాజకీయ కక్ష సాధించుకోండని అన్నారు. ఆదివారం మహబూబ్ నగర్ జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటించారు. కురుమూర్తి స్వామిని దర్శించుకొని.. కొండకు వెళ్లే ఘాట్ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. సీఎం రేవంత్ రెడ్డితోపాటు మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, మహబూబ్ నగర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి దామోదర రాజనర్సింహా, జిల్లా కాంగ్రెస్ నేతలు కురుమూర్తి వెంకన్న స్వామి పూజల్లో పాల్గొన్నారు. పదేళ్లు ఏ అభివృద్ధి చేయకపోవడంతో ఇంకా వలసలు కొనసాగుతున్నాయి. మహబూబ్ నగర్ జిల్లా వలసలకు కేరాఫ్ అడ్రస్ అని.. వలసలు ఆపాలని ప్రయత్నిస్తుంటే బీఆర్ఎస్ నాయకులు అడ్డుపడుతున్నారని ముఖ్యమంత్రి అన్నారు. జిల్లాని ఆనుకొని కృష్ణానది వెళ్తున్నా.. మహబూబ్ నగర్ లో కరువు తాండవిస్తోందన్నారు. పాలమూరు జిల్లా అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ఆయన అన్నారు. కురుమూర్తి, మన్నెంకొండ జాతరలను ఇంకా ఘనంగా నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. గతంలో మహబూబ్ నగర్ జిల్లా ప్రజలకు కేసీఆర్ కు ఓట్లు వేసి.. పార్లమెంట్ కు పంపిన కృతజ్ఞతను కేసీఆర్ మర్చిపోవద్దని ఆయన చెప్పుకొచ్చారు. పాలమూరు జిల్లా అండగా నిలబడితేనే కేసీఆర్ రెండు సార్లు ముఖ్యమంత్రి అయ్యారని అన్నారు. అయినా.. పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్, బీఆర్ఎస్ నాయకులు మహబూబ్ నగర్ జిల్లా ప్రాజెక్టులను పట్టించుకోలేదని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర సీఎంగా పాలమూరు బిడ్డకు అవకాశం వచ్చిందని రేవంత్ రెడ్డి అన్నారు. కురుమూర్తి స్వామి ఆశీర్వాదంతోనే ఆయన ఈ స్థాయిలో ఉన్నానని చెప్పారు. కురుమూర్తి దేవాలయానికి రూ.110 కోట్లతో ఘాట్ రోడ్డు నిర్మాణం చేపట్టారు. పామూరు జిల్లా ప్రజలకు కురుమూర్తి బ్రహ్మోత్సవాల శుభాకాంక్షలు తెలిపారు. తిరుపతి వెళ్లలేని వాళ్లకు.. పేదల తిరుపతిగా కురుమూర్తి వెంకన్న స్వామి కరుణిస్తాడని భక్తులకు నమ్ముతారని అన్నారు. పాలమూరు జిల్లా ప్రజల చెమటతోనే ఎన్నో ప్రాజెక్టులు రూపుదిద్దుకున్నాయని, ఈ జిల్లా ప్రజల ఆశీర్వాదంలోనే పార్లమెంట్ కు వెళ్లానని ఆయన గుర్తు చేసుకున్నారు. కృష్ణమ్మ జలాలతో పాలమూరును సస్యశ్యామలం చేస్తానని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఇచ్చాడు. సాగునీటి ప్రాజెక్టులకు నిధులిస్తుంటే.. కొందరు విమర్శలు చేస్తున్నారని అన్నారు సీఎం. ఇంకో రకంగా రాజకీయంగా విమర్శలు చేయండి. కానీ.. అభివృద్ధికి అడ్డు పడొద్దని రేవంత్ రెడ్డి సూచించారు. పాలమూరు జిల్లా ప్రాజెక్టులకు అడ్డుపడితే ఎవ్వర్నీ క్షమించవద్దని సీఎం రేవంత్ రెడ్డి యువతకు సూచించారు. నారాయణ్‌పేట్ - కొడంగల్ ప్రాజెక్టు పూర్తి చేసి త్వరలోనే మక్తల్, నాగర్‌కర్నూల్, కొడంగల్ ప్రాంతాలకు కృష్ణా జలాలను పారిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. "తెలంగాణ వచ్చి పదేళ్లవుతున్నా పాలమూరు నుంచి వలసలు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ జిల్లా బిడ్డగా సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయకపోతే నన్ను చరిత్ర క్షమించదు" అని అన్నారు. కురుమూర్తి వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ముఖ్యమంత్రి స్వామి వారిని దర్శించుకున్నారు. దేవాలయంలో లక్ష్మీదేవి, భూదేవి అమ్మవార్లను దర్శించుకుని ఆశీర్వచనం తీసుకున్నారు. అంతకు ముందు శ్రీ కురుమూర్తి స్వామి ఆలయానికి రూ.110 కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న ఘాట్ రోడ్డు, ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ, ఆలయ ప్రాశస్త్యాన్ని వివరించారు. దేవాలయ అభివృద్ధి కార్యక్రమాలకు అంచనాలు రూపొందించి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. 'పాలమూరు జిల్లా వలసలకు మారుపేరు.. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా పాలమూరు జిల్లాలో ప్రాజెక్టులు పూర్తి కాలేదు.. ప్రజా ప్రభుత్వ భగీరథ ప్రయత్నాన్ని అడ్డుకోవాలని చూడొద్దు'.. అని అన్నారు. వలసలు నిరోధించడానికి జిల్లాలో ప్రాజెక్టులను పూర్తి చేసి, పాడి పంటలతో విలసిల్లేలా ప్రభుత్వ నిర్ణయాలు ఉంటాయన్నారు. ఈ జిల్లా బిడ్డగా సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయకపోతే నన్ను చరిత్ర క్షమించదని చెప్పారు. అడ్డుకోవాలని చూసే వారిని పాలమూరు జిల్లా ప్రజలు క్షమించరని అన్నారు. అలాంటివారు చరిత్ర హీనులుగా మిగిలిపోతారని హెచ్చరించారు. జిల్లాలో అమర్‌రాజా బ్యాటరీస్ కంపెనీలో 2 వేల మంది స్థానిక నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు ఇవ్వడానికి కంపెనీ అంగీకరించిందన్నారు. ఈ ప్రాంతంలో ఏ కంపెనీలు వచ్చినా ఈ ప్రాంత నిరుద్యోగులకు శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు ఇప్పించే బాధ్యత ప్రభుత్వానిదని స్పష్టం చేశారు. జిల్లాలో గ్రామ గ్రామానికి, తండాలకు బీటీ రోడ్లు వేసే బాధ్యత తమదని, ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు ఆదేశాలిచ్చారని చెప్పారు. విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించి జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు నడిపించుకుందామన్నారు.

**సస్యశ్యామలం చేస్తాం**

పాలమూరు అభివృద్ధికి ఎవరూ ఆటంకం కలిగించినా ప్రజల చమటల్లో కొట్టుకుపోతారని సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. ఇక్కడి యువత మీకు ఎలా గుణపాఠం చెప్పాలో అలా చెబుతారని అన్నారు. తన మీద కోపముంటే, తనను సాధించండి అంతేకానీ పాలమూరు జోలికి వస్తే ఊరు కునేది లేదని హెచ్చరించారు. ఉమ్మడి పాలమూరును కృష్ణా జలాలతో తడుపుతామని హామీ ఇచ్చారు. మక్తల్-నారాయణపేట- కొడంగల్ ప్రాజెక్టును పూర్తిచేసి ఆ ప్రాంతాలను సస్యశ్యామలం చేస్తామని స్పష్టం చేశారు. ప్రసిద్ధి గాంచిన కురుమూర్తి, మన్యంకొండ దేవాలయాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని చెప్పారు. జిల్లాలోని అన్ని గ్రామాలకు రోడ్లు వేసి తీరుతామన్నారు. అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేసి నివేదికను అందజే యాలని కలెక్టర్‌ను ఆదేశించారు. ముఖ్యమంత్రి వెంట మంత్రులు దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఐక్యంగా ఉంటేనే సురక్షితం



**మొదటి పేజీ తరువాయి**

పార్టీలు ఓబీసీలు తమలో తాము పోరాడాలని ప్లాన్ చేస్తున్నాయంటూ ఆరోపణలు చేవారు. 'ఓబీసీ కమ్యూనిటీ విచ్ఛిన్నం కావాలని మీరు అనుకుంటున్నారా..? మీరు విడిపోతే మీ గొంతు బలహీనపడుతుంది. ఏక్ రహేంగే తో సేఫ్ రహేంగే' అని ప్రధాని మోడీ పిలుపునిచ్చారు.

జార్ఖండ్‌కు చెందిన చాలా మంది యువకులు ఆర్మీలో ఉన్నారని ప్రధాని చెప్పారు. 'జమ్మూ కాశ్మీర్‌లో ఆర్టికల్ 370 వల్ల మనం చాలా మంది జవాన్లను కోల్పోయాం. మోడీ ఈ గోడను బద్దలు కొట్టారు. కానీ కాంగ్రెస్, దాని మిత్ర పక్షాలకు ఇది ఇష్టం లేదు. దేశానికి స్వాతంత్ర్యం, రాజ్యాంగం వచ్చిన ఏడు దశాబ్ధాల వరకు అంబేద్కర్ రాజ్యాంగం కాశ్మీర్‌లో అమలు కాలేదు. అక్కడి దళితులు, ఆదివాసీలకు రిజర్వేషన్లు లభించలేదు. ఆర్టికల్ 370 తొలిగిన తర్వాత, అక్కడ అంబేద్కర్ రాజ్యాంగంపై ప్రమాణ స్వీకారం చేశారు' అని మోడీ అన్నారు.

రాష్ట్రంలోనికి బంగ్లాదేశ్ చొరబాట్లను అడ్డుకుంటామని ప్రధాని హామీ ఇచ్చారు. జార్ఖండ్ తన కుమార్తెలు, ప్రజల ఆధీనంలో ఉన్న భూమి భద్రత కోసం ఎన్డీయే ప్రభుత్వం అవసరమని ప్రధాని మోడీ అన్నారు. దేశంలో అత్యంత సంపన్నమైన జార్ఖండ్‌ని మనం నిర్మించాలని, తాను జార్ఖండ్ ప్రజల సాయం, ఆశీర్వాదం కోసం వచ్చామని, బీజేపీని గెలిపించాలని ఆయన అన్నారు. జార్ఖండ్‌లో నవంబర్ 13 మరియు 20 తేదీల్లో రెండు దశల్లో పోలింగ్ జరగనుంది. నవంబర్ 23న ఓట్లు లెక్కించబడతాయి.

# పరిశ్రమల స్థాపనకు తెలంగాణ అనుకూలం

**మొదటి పేజీ తరువాయి**

తాము వారికి ఆహ్వానాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా, మలేషియా-భారత్ మధ్య వాణిజ్య సంబంధాలు మరింత బలపడాలని, రెండు దేశాల సంస్కృతుల్లో అనేక సారూప్యతలు ఉన్నందున పరస్పర సహకారం సులభంగా జరగవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. మలేషియా పారిశ్రామిక వేత్తలకు డిసెంబరులో తెలంగాణ సందర్శన కోసం ఏర్పాట్లు చేస్తున్నామని కూడా ఆయన పేర్కొన్నారు. అలాగే, తన రాజకీయ ప్రస్థానం 25 సంవత్సరాలను పూర్తి చేసుకున్న సందర్భంలో, తనను ఆదరించిన మిత్రులు, సహచరులు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన శ్రీధర్ బాబు, ఈ సందర్భంగా సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే వంటి నేతల ద్వారా ఎన్నో ప్రోత్సాహాలు, ప్రాధాన్యతలు పొందిందని చెప్పారు. మంత్రిగా పనిచేసిన నలుగురు ముఖ్యమంత్రుల నుంచి కూడా అనేక ప్రోత్సాహాలు, ఆదరాభిమానాలు పొందినట్లు తెలిపారు. ఈ సమావేశంలో తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, సాట్ చైర్మన్ శివసేనా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హామీల అమలులో ప్రభుత్వం విఫలం



**మొదటి పేజీ తరువాయి**

గుర్తుకు ఓటు వేస్తే చేతి వృత్తుల వాళ్లకు గొంతు కోసిన పాలన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం సాగుతోందని, బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎన్నో పథకాలు ఉండేది కులవృత్తులను బలోపేతం చేసేలాగా ఎన్నో పథకాలు తీసుకొచ్చావన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం.. బీసీ వర్గాలకు తీరని అన్యాయం చేస్తుందని, రేవంత్ రెడ్డి రాగానే బీసీ బంద్ అయింది రైతుబంధు బంద్ అయిందన్నారు. బీసీల ఓట్ల కోసం ఇప్పుడు కులగణన అని కొత్త నినాదం ఎత్తుకున్నారని, సర్వే కోసం ఇంటికి వెళ్తే అధికారులను జనం నిలదీస్తున్నారన్నారు.

'బీసీలకు సబ్ ప్లాన్ అని చెప్పావ్ ఒకటన్న అమలు అయ్యాయా. కుల గణన కోసం కావాలంటే ఆ ప్రశ్నలను తగ్గించండి. కేవలం కులాలకు సంబంధించిన సమాచారం మాత్రమే తీసుకోండి. ఆర్థిక అంశాలను ఆ ఫార్ములా నుంచి తొలగించండి. కులగర్ల కోసం చేస్తే కులాలకు సంబంధించిన వివరాలు సేకరించేలాగా ఫామ్ రూపొందించండి. కుల గణన చేసిన 42% రిజర్వేషన్లు అమలు అయ్యేలాగా చేయండి. మా ఎమ్మెల్యేల మీద దాడులు చేయడం కాదు ఇచ్చిన మాటను మీద నిలబెట్టుకో. ఇదే వరంగల్లో రైతుల డిక్లరేషన్ ప్రకటించారు. ఏ మార్కెట్ పోదాం రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వడం లేదు. రాష్ట్రంలో రైతులకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నట్లు మహారాష్ట్రలో ఈ ముఖ్యమంత్రి బోగస్ మాటలు చెబుతున్నాడు. రైతులకు బోనస్ ఎక్కడ ఇచ్చావు ఒక్కచోటన్న ఇచ్చావా చూపిస్తావా ఏ మార్కెట్ పోదాం. నువ్వు ఇచ్చిన హామీలన్నీ అమలు చేసే వరకు నిలదీస్తూనే ఉంటాం నిన్ను వెంటాడుతూనే ఉంటాం. కేసులు పెట్టుకున్న పాసులు పెట్టుకున్న భయపడేది లేదు.కులగణనలో అధికారులను నిలదీయండి.. అడగండి.. దీని వివరాలు దేనికి ఎందుకు అని అడగండి. కాంగ్రెస్ ఎమ్మెల్యేలను అడగండి.. 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించిన తర్వాతనే ఈ వివరాలు తీసుకోండని జనం నిలదీయండి.. నిలదీయండి వివరాలు రాయించుకోండి. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు మీరు అమలు చేస్తారని కుల గణన కోసం వస్తున్న అధికారులను రాసి ఇవ్వమని అడగండి నిలదీయండి. బాంబుల శాఖ మంత్రి గురించి మీరు అడుగుతున్నారు.. ఆయనకు బాంబుల శాఖ అని పేరు పెట్టండి.. వాళ్లని మాత్రం వదిలిపెట్టం కచ్చితంగా నిలదీస్తాం.. విజయోత్సవాలు చేయాలా వారవోత్సవాలు చేయాలనేది మేము నిర్ణయిస్తాం.. డిసెంబర్ 9కి ఏడాది పూర్తయిన నేపథ్యంలో వాళ్లు ఎలా వైఫల్యం చెందారో మేము అన్ని వివరాలు సేకరించి వైఫల్య వారోత్సవాలను నిర్వహిస్తాం..' అని కేటీఆర్ అన్నారు.

# బిల్లులు రాక కాంట్రాక్టర్ల ఇబ్బందులు

**మొదటి పేజీ తరువాయి**

ఆయన మాట్లాడుతూ.. నాంపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో వివిధ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభిస్తున్నామన్నారు. గత అనేక సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో శాసనసభ్యులుగా, కార్పొరేటర్లుగా మజ్లిస్ పార్టీ నేతృత్వం వహిస్తుందన్నారు. మజ్లిసేతర ప్రాంతాల్లో ప్రభుత్వం నుంచి ఎటువంటి సహకారం కూడా ప్రజలకు అందకుండా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని మండపడ్డారు. మజ్లిస్ కార్పొరేటర్లు, ఎమ్మెల్యేలు పక్షపాతంతో వ్యవహరిస్తూ ఇక్కడి ప్రజలకు అన్యాయం చేస్తున్నారు. పార్లమెంటు సభ్యుడిగా బాధ్యతగా నాంపల్లి నియోజకవర్గ ప్రజలకు మేలు చేసేలా అనేక పనులు చేస్తున్నామన్నారు. నిర్లక్ష్యానికి గురైన ప్రాంతాల్లో జీహెచ్ఎంసీ, వాటర్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ల సాయంతో సుమారు రూ.78 లక్షలతో కమ్యూనిటీ హాళ్లు, ఓపెన్ జిమ్స్, బోర్ వెల్స్.. ఇలా అనేక సౌకర్యాలు కల్పించేలా అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. బస్తీ నాయకులు, ప్రజలు రాజకీయాలకు అతీతంగా ముందుకురావాలన్నారు. హైదరాబాద్ నగరంలో జీహెచ్ఎంసీ, వాటర్ వర్క్స్ డిపార్ట్ మెంటుకు నిధుల కొరత వేధిస్తుందన్నారు. కనీసం వీధి లైట్లు హ్యాండిల్ చేసే సిబ్బందికి కూడా జీతాలివ్వడం లేదు. దీంతో సమ్మెకు దిగారన్నారు. హైదరాబాద్ నగరంలో కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వని కారణంగా కొత్త టెండర్లు తీసుకునే పరిస్థితి లేదన్నారు. నగరంలో అంబర్ పేట్, ఖైరతాబాద్, సికింద్రాబాద్, నాంపల్లి, గోషామహల్ వంటి ప్రాంతాల్లోని బస్తీల్లో నిధుల కొరతతో ప్రజలకు అన్యాయం జరుగుతుందని మండిపడ్డారు. జీహెచ్ఎంసీ, వాటర్ వర్క్స్ డిపార్ట్ మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్ మెంట్లకు నిధుల కొరతతో అరకొర సౌకర్యాలతో పాఠశాలలు నడుస్తున్నాయని తెలిపారు. నిధుల కేటాయింపులో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలన్నారు.

# ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించండి

**మొదటి పేజీ తరువాయి**

మాట్లాడుతూ జార్ఖండ్ ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించిన ఏఐసీసీ నా యకత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మల్లిఖార్జున ఖర్గే నా యకత్వం లో రాహుల్ గాంధీ కాశ్మీ ర్ నుండి కన్యాకుమారి దాకా చేసి న జోడో యాత్ర తో దేశం లో ప్రజా స్వామిక శక్తులను ఏకం చేశారని అన్నారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ రెండు సందేశాలు ఈ దేశా నికి ఇచ్చారని వివరించారు. విద్వే షాలను రగిలించే వారి చేతిలో ఈ దేశాన్ని పెట్టేందుకు మేము సిద్ధంగా లేము, విశాల భారతదేశంలో ప్రేమ అనే దుకాణం తెరిచి అన్ని జాతులు, మతాలకు సమాన అవకాశాలు ఇస్తామని సందేశం ఇచ్చారని వివరించారు. అదే సందర్భంలో ఈ దేశంలోని వనరులు, సంపద, ప్రభుత్వ రంగ సంస్థలు ఈ దేశ ప్రజలకే చెందాలి తప్ప కొద్ది మంది క్రోనీ క్యాపిటల్ లిస్ట్ ల చేతిలో పెట్టేందుకు సిద్ధంగా లేమని సందేశం ఇచ్చారని తెలిపారు. అదాని, అంబానీ వంటి క్రోనీ క్యాపిటల్ లిస్ట్ ఈ దేశాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ పెద్ద పోరాటం చేస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపిస్తేనే జార్ఖండ్ వనరులు రక్షించబడతాయని అన్నారు. ఈ దేశ సంపద జనాభా నిష్పత్తికి అనుగుణంగా పంపిణీ జరగాలి అంటే రాజ్యాంగాన్ని రక్షించుకొని ముందుకు పోవాలి అందుకు ఇండియా కూటమి అభ్యర్థుల ను గెలిపించడమే మన ముందు ఉన్న లక్ష్యం అని తెలిపారు. కొద్దిమంది పెట్టుబడిదారుల చేతుల్లో జార్ఖండ్ రాష్ట్రాన్ని పెట్టేందుకు బిజెపి




ప్రయత్నిస్తుందని చైతన్యం గల కాంగ్రెస్ కార్యకర్తలు జార్ఖండ్ రాష్టాన్ని, ఇక్కడి వనరులను ఆ దోపిడీ దారుల నుండి కాపాడు కోవాల్సిందిగా పిలుపు నిచ్చారు. జార్ఖండ్ ప్రజలు డబ్బుకు లొంగి పోయే రకం కాదని వాళ్ళకి వివేచన, విచక్షణ ఉందనీ ఆ పరంపరను కాపాడాల్సిందిగా పిలుపు నిచ్చారు. బ్లాక్, గ్రామ కాంగ్రెస్, పోలింగ్ బూత్ అధ్యక్షులు సమావేశమై విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించాలని తెలిపారు. ఇండియా కూటమి ఇస్తున్న హామీలు, మేనిఫెస్టోను ఓటర్లకు పెద్ద ఎత్తున వివరించాలని, విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. రాంఘర్ అభ్యర్థి మమతా దేవిని భారీ మెజార్టీతో గెలిపించాలని, అలాగే కూటమి అభ్యర్థులను అందరినీ గెలిపించాలన్నారు. ఈ సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు ఏఐసీసీ నాయకులు గులాం అహమద్ మీర్ ,ఏఐసీసీ సెక్రటరీ సిరివెళ్ల ప్రసాద్, జార్ఖండ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రెసిడెంట్ కేశవ్ కమలేష్ మహతో, షహ నాజ్ అన్వర్ , మైనారిటీ సెల్ అధ్యక్షులు తారీక్ అన్వర్ ,షకీల్ అహ్మద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మరియు స్థానిక నియోజక వర్గ నాయకులు, మండల ,గ్రామ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
సోమవారం
11 నవంబర్
2024



# యాదగిరిగుట్టకు పోటెత్తిన జనం

## దర్శనానికి 3 గంటల సమయం



హైదరాబాద్, నవంబర్ 10 : యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దర్శనానికి భక్తులు పోటెత్తారు. స్వామివారి దర్శనం కోసం భారీగా క్యూ లైన్‌లలో భక్తులు వేచి ఉన్నారు. స్వామివారి దర్శనానికి మూడు గంటల సమయం పడుతుండటంతో భక్తులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. కార్తీక మాసం సందర్భంగా భక్తులు విశేష సంఖ్యలో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించుకుంటున్నారు. కార్తీక మాసం, దానికి తోడు ఆదివారం సెలవుదినం కావడంతో ఇష్టదైవాలయ దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో క్షేత్రాలకు చేరుకుంటున్నారు. పార్కింగ్ స్థలం వాహనాలతో నిండిపోయి, మైదానం చుట్టూ ఉన్న రింగ్ రోడ్డుపై కూడా వాహనాలు నిలిచిపోయాయి. కార్తీక మాసాన్ని పురస్కరించుకుని సత్యదేవుని వ్రతం, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన దీపారాధనలు భక్తులతో కిటకిటలాడాయి.

కొండపైనున్న గర్భగుడి వద్ద పంచనారసింహుని సమేతంగా రామలింగేశ్వర స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కాగా ప్రధాన ఆలయం, కల్యాణోత్సవం, వ్రత మండపాలు, ఆలయ తిరువీధులు, శివాలయం, ప్రసాద వెండశాల, కొండకింద వ్రత మండపం, లక్ష్మీ పుష్కరిణి, అన్నదాన సత్రం, కళ్యాణ కట్ట తదితర ప్రాంగణాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆలయానికి ఉత్తర దిశలో చిత్రపటాలు చేసేందుకు భక్తులు పోటీ పడ్డారు. అదేవిధంగా భక్తులను కొండపైకి తరలించేందుకు ఆర్టీసీ అధికారులు ఏర్పాట్లు చేశారు. సుప్రభాత సేవతో స్వామివారిని మేల్కొలిపిన అర్చకస్వాములు స్వయంభువులకు సంప్రదాయబద్ధంగా నిత్యపూజలు నిర్వహించారు. కొండపై ఉన్న శివాలయంలో శ్రీరామలింగేశ్వర స్వామివారికి నిత్య పూజలు, రుద్రహవన పూజలు, శివగామరితితో పాటు శ్రీ పర్వతవర్ధిని నిర్వహించారు. మరోవైపు రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రాజన్న ఆలయంలో కార్తీకమాసం సందర్భంగా భక్తుల రద్దీ నెలకుంది. ఆలయం ముందు భక్తులు కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు చెల్లించుకుంటున్నారు. స్వామివారి దర్శనానికి నాలుగు గంటల సమయం పడుతుండటంతో తీవ్ర ఇబ్బంది ఎదుర్కొన్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా ఈరోజు రేపు గర్భాశయంలో భక్తులచే నిర్వహించే ఆర్జిత సేవలను ఆలయ అధికారులు రద్దు చేశారు.



# జూబ్లీహిల్స్‌లోని హోటల్‌లో భారీ పేలుడు

### పలువురికి తీవ్ర గాయాలు

### రిఫ్రిజిరేటర్ కంప్రెషర్ ‌పేలడంతో ప్రమాదం

### పక్కనున్న బస్తీలోని ఆరు ఇండ్లు ధ్వంసం

హైదరాబాద్, నవంబర్10: హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 1 చెక్‌పోస్ట్ సమీపంలో భారీ పేలుడు సంభవించింది. ఆదివారం తెల్లవారుజామున.. తెలంగాణ స్పైసీ కిచెన్ రెస్టారెంట్‌లో ఈ ఘటన జరిగింది. రెస్టారెంట్‌లోని రిఫ్రిజిరేట్ కంప్రెషర్ ఒక్కసారిగా పేలడంతో భారీ శబ్దంతో పేలుడు సంభవించింది. దీంతో పెద్ద శబ్దంతో మంటలు భారీ ఎత్తున ఎగిసిపడ్డాయి. ఈ ఘటనలో హోటల్ ప్రహరీ గోడ కూలి పక్కనే ఉన్న బస్తీలోని ఇళ్లపై పడింది. దీంతో ఓ మహిళతో పాటుగా బాలిక తీవ్రంగా గాయపడింది. ఏసీ కంప్రెషర్ లేదా ఫ్రిజ్ కంప్రెషర్ పేలడంతో భారీ పేలుడు సంభవించినట్లు ప్రాథమికంగా గుర్తించారు. భారీ పేలుడుతో రెస్టారెంట్ ప్రహరీ రాతి గోడ పూర్తిగా ధ్వంసం అయ్యింది. అయితే హోటల్ పక్కనే దుర్గా భవానీ బస్తీలో కొందరు పేదలు సిమెంట్ రేకులతో తాత్కాలికంగా నిర్మించిన షెడ్లలో నివాసం ఉ ంటున్నారు. ప్రహరీ గోడ రాళ్ల ఎగిరిపడి వారి బస్తీలోని ఇండ్లపై పడటంతో ఐదు ఇండ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. ఓ మహిళ, మరో బాలికకు తీవ్ర గాయాలయ్యాయి. గాయాలపాలైన వారిని వెంటనే ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారికి ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. వారికి ఎటువంటి ప్రమాదం లేదని వైద్యులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే స్పాట్‌కు చేరుకొని సహాయక చర్యలు ముమ్మరం చేశారు. కంప్రెషర్ పేలుడు ద్వారానే ఈ ఘటన చోటు చేసుకుందని పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు. విచారణ తర్వాత పేలుడుకు గల కారణాలు తెలుస్తాయన్నారు. ఇదిలా ఉ ండగా.. గాఢ నిద్రలో ఉండగా.. ఒక్కసారిగా పేలుడు శబ్దం రావటంతో చుట్టు పక్కల ప్రాంతాల ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. తాము గత 40 ఏళ్లుగా ఈ బస్తీలో ఉంటున్నామని బాధితులు వెల్లడించారు. చిన్నచిన్న పనులు చేసుకొని కుటుంబాన్ని పోషించుకునే తాము పేలుడు ధాటికి సర్వం కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరుతున్నారు. ఘటనా స్థలికి చేరుకున్న ఎమ్మెల్యే దానం నాగేందర్ ధ్వంసమయిన ఇళ్లను పరిశీలించారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మరోవైపు ఇళ్లు నష్టపోయిన బాధితులు ఆవేదన చెందుతున్నారు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు. కాగా, ఈ ప్రమాదంలో ప్రాణ నష్టం జరగకపోవటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## బాలికపై బావ లైంగికదాడి

మొదటి పేజీ తరువాయి



దీపావళి పండుగ నాడు చిత్రీయాల గ్రామానికి చెందిన బాలిక మిస్సింగ్ పై చందంపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు అందింది. బాధితుల ఫిర్యాదు మేరకు చందంపేట ఎస్సై సతీష్ కేసు నమోదు చేసి విచారణ చేయగా.. నిందితుడు లైంగికదాడికి పాల్పడిన విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో నిందితుడిని రిమాండ్ కు తరలించారు. నిందితుడికి పోక్సో చట్టం కింద చర్యలు తీసుకోవాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు.

## కాసిపేటలో పులుల సంచారం



**కాసిపేట, నవంబర్10 :** మంచిర్యాల జిల్లాలో పులుల సంచారం ఆందోళన కలిగిస్తోంది. పులుల సంచారంతో అక్కడి ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. కాసిపేట మండలం పెద్ద ధర్మారం సమీపంలో పులి సంచరిస్తున్నట్లు తెలుస్తోంది. గత ఆదివారం మామిడిగూడెం పంచాయతీ గోండుగూడకు చెందిన చిత్రు అనే గిరిజన రైతుకు చెందిన ఆవుల మందపై పులి దాడి చేసిన విషయం తెలిసిందే. సురక్షిత ఆవాసం కోసం వెతుకుతూ.. 3 రోజుల క్రితం పెద్దపల్లి కవ్వాల అభయారణ్యంలోకి వెళ్లినట్లు స్థానికులు, అధికారులు పేర్కొంటున్నారు. శనివారం తెల్లవారుజామున పెద్ద ధర్మారం గ్రామానికి అతి సమీపంలోని రహదారిపై పులి అడుగులు కనిపించడంతో ప్రజలు ఉలిక్కిపడ్డారు. పంటచేన్లలో కాపలా ఉన్న కొందరు పెద్దపులి అరుపులు వినిపించినట్లు చెబుతున్నారు. ముత్యంపల్లి అటవీ సెక్షన్ పరిధిలోకి పెద్దపులి రావడంతో అటవీ శాఖ సిబ్బందిని అధికారులు అప్రమత్తం చేశారు. వ్యవసాయ కూలీలు, పశువుల కాపర్లు అటవీ ప్రాంతంలోకి వెళ్లొద్దని సూచించారు. పులిని గుర్తించేందుకు ట్రాకింగ్ కెమెరాలను సైతం ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. పులికి ఎలాంటి హానీ తలపెట్టకుండా ఉండేందుకు స్థానిక అటవీ అధికారులు శివారు గ్రామాల్లోని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. సమీప గ్రామాల ప్రజలు ఒంటరిగా తిరగవద్దని తమ పనులను ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల్లోపు చేసుకోవాలన్నారు. పశువులు, మేకలు మేపుకోవడానికి అటవీ ప్రాంతం వైపు వెళ్లకూడదని సూచించారు.

## కుటుంబంలో విషాదం నింపిన రిసెప్షన్

### వధువు అన్న మృతి..

హైదరాబాద్, నవంబర్ 10: మంగళ వాయిద్యాలు, వేద మంత్రాలతో వధూవరులు ఏకమయ్యారు. ఆ తర్వాత రిసెప్షన్ జరగాల్సి వుంది. ఈ వేడుకకోసం వధువు కుటుంబం బయలు దేరింది ఇంతలోనే విధి చిన్న చూపుచూసింది. రోడ్డు ప్రమాదంలో వధువు అన్న, తన స్నేహితురాలు మృతి చెందగా.. వధువు తల్లి దండ్రులు కొన ఊపరితో కొట్టమిట్టాడుతున్నారు. ఈఘటన జగిత్యాల - కరీంనగర్ జాతీయ రహదారిపై దరూర్ వద్ద చోటుచేసుకుంది. హన్మకొండలోని యువకుడితో కూతురి పెళ్లిని ఘనంగా జరిపించారు తల్లిదండ్రులు. ఇక రిసెప్షన్ వేడుక హనుమకొండలో ఉండటంతో వధువు కుటుంబ సభ్యులు బయలుదేరారు. రిసెప్షన్ వేడుక కూడా హంగులు, ఆర్భాటాలు, నవ్వులు, చిందులు వేస్తూ అందరూ గడిపారు. ఇక ఇంటికి వెళ్లేందుకు వధువు అన్న, తన స్నేహితురాలు, తల్లిదండ్రులు బయలు దేరారు. జగిత్యాల -కరీంనగర్ జాతీయ రహదారిపై దరూర్ వద్దకు రాగానే జగిత్యాలకు చెందిన డిపోకి చెందిన సూపర్ లగ్జరీ బస్సు.. కారును బలంగా ఢీకొట్టింది. దీంతో ప్రమాదంలో వధువు అన్న సంకీర్త్, స్నేహితురాలు రాజీ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. కారు వెనుక సీట్లో కూర్చున్న వధువు తల్లి,దండ్రులకు తీవ్ర గాయాలయ్యాయి. తల్లి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. ప్రమాదంపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కారును ఢీకొట్టిన బస్సు డ్రైవర్‌ను అదుపులో తీసుకున్నారు. జగిత్యాల డిపోకు చెందిన ఆర్టీసి బస్సు ముందు టైరు ఊడిపోయి ఉండటం పోలీసులు గమనించారు. అయితే.. టైరు ఊడిపోయి ప్రమాదం జరిగిందా? లేక ఢీకొట్టిన సమయంలో టైరు ఓడిపోయిందా? అనే దానిపై డ్రైవర్ తో దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనపై ఇంకా క్లారిటీ రాలేదు. ఈ సంఘటనపై బాధిత కుటుంబ సభ్యులకు తెలిపారు. దీంతో కూతురి రిసెప్షన్ వేడుకలో తీవ్ర విషాదం నెలకొంది. ఒక పక్క నవ వధువు.. మరో పక్క అన్న మృతదేహం.. ప్రాణాలతో కొట్టు మిట్టాడుతున్న తల్లిదండ్రులను చూసి కుటుంబ సభ్యులు, రిసెప్షన్‌కు వచ్చిన వారందరూ కన్నీరుమున్నీరుగా విలపించారు. దీంతో ఆసుపత్రి వాతావరణం అంతా కుటుంబ రోదనలతో నిండిపోయింది.

## నిత్య అన్నదాన పథకానికి విరాళం



శ్రీశైలం, నవంబర్ 10 ( రోమింగ్ న్యూస్ ) శాశ్వత అన్నప్రసాద పథకానికి విరాళం రూ. 1,00,116 /-లను శ్రీ పసుపులేటి నాగరాజు, గుంటూరు వారు అందజేశారు. ఈ మొత్తాన్ని సహాయ కార్యనిర్వహణాధికారి జి.స్వాములుకు అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి. మరియు శాశ్వత అన్నప్రసాద పథకానికి విరాళం రూ. 1,00,116 /-లను శ్రీ ఎం. వసంతలక్ష్మి, రంగారెడ్డి జిల్లా తెలంగాణా వారు అందజేశారు. ఈ మొత్తాన్ని సహాయ కార్యనిర్వహణాధికారి జి.స్వాములుకు అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి.



# సిబ్బంది వసతి గృహాల నిర్మాణ పనుల పరిశీలన



శ్రీశైలం, నవంబర్ 10 ( రోమింగ్ న్యూస్ ) : శ్రీశైలం ప్రాజెక్టుకాలనీలో దేవస్థానం నిర్మించిన సిబ్బంది వసతి గృహాల నిర్మాణపు పనులను ఈ రోజు ( 10.11.2024) ఇంఛార్జి కార్యనిర్వహణాధికారివారు ఈ. చంద్రశేఖరరెడ్డి సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంఛార్జి కార్యనిర్వహణాధికారివారు మాట్లాడుతూ నిర్మాణానికి సంబంధించిన పనులన్నింటినీ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సిబ్బంది వసతిగృహాలకు మంచినీటి సరఫరాకై నిర్మాణంలో ఉన్న నీటిసంపుల పనులను మరింత వేగవంతం చేయాలన్నారు. అదేవిధంగా వాటికి అవసరమైన మోటార్లను కూడా ఏర్పాటు చేసే పనులను కూడా చేపట్టాలన్నారు. విద్యుత్ సరఫరాకు సంబంధించి హెచ్. టి. యార్డు పనులను వెంటనే ప్రారంభించాలన్నారు. ముఖ్యంగా వసతిగృహాల వద్ద సీ. సీరోడ్లు మరియు మురుగునీటి వ్యవస్థ సంబంధించిన పనులు వెంటనే ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. అవసరమైతే పనివారి సంఖ్యను మరింతగా పెంచి నిర్మాణాన్ని పూర్తి చేయాలని గుత్తేదారుడిని ఆదేశించారు. పనుల నాణ్యతలో కూడా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రాబోవు ఫిబ్రవరి మాసం చివరి వారానికంతా అన్ని పనులను పూర్తి చేయాలని సూచించారు. కాగా మొత్తం 3 నమూనాలలో అనగా- బి. హెచ్. కె. స్మాల్, 1- బి. హెచ్. కె. బిగ్ మరియు 2 బి. హెచ్.కె బిగ్ పేర్లతో వీటిని దేవస్థానం నిర్మించింది. 1 - బి.హెచ్.కె స్మాల్ నందు 108 గృహాలు, 1- బి. హెచ్. కె. బిగ్ నందు 108 గృహాలు, 2 బిహెచ్ కె బిగ్ నందు 81 గృహాలుగా మొత్తం 297 గృహాలు నిర్మించబడ్డాయి.ఈ పరిశీలనలో ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు ఎం. నరసింహారెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లు (ఐ /సి) పి. చంద్రశేఖరశాస్త్రి, పి.వి. సుబ్బారెడ్డి, సహాయ ఇంజనీర్ ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.





# పోరాడి ఓడిన భారత్

## స్వల్ప లక్ష్యాన్ని ఛేదించిన దక్షిణాఫ్రికా..

**గెబేహా:** భారత్‌తో జరుగుతున్న నాలుగు టీ20ల సిరీస్‌లో భాగంగా రెండో మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా జట్టు 3 వికెట్ల తేడాతో గెలిచింది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 124 పరుగులకు పరిమితమైంది. హార్దిక్ పాండ్య (39: 45 బంతుల్లో 4 ఫోర్లు, ఒక సిక్స్) రాణించాడు. స్వల్ప లక్ష్య ఛేదనలో సఫారీ జట్టు చెమటోడ్చి నెగ్గింది. ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో ఆ జట్టు 19 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఆ జట్టులో స్టబ్స్ (47లి) టాప్ స్కోరర్. భారత బౌలర్లలో వరుణ్ చక్రవర్తి అద్భుతంగా చెలరేగాడు. 4 ఓవర్లలో కేవలం 17 పరుగులే ఇచ్చి 5 వికెట్లు తీశాడు. అర్ష్‌దీప్ సింగ్, రవి బిష్ణోయ్ చెరో వికెట్ పడగొట్టారు. ఈ విజయంతో రెండు జట్లు 1-1తో సమమయ్యాయి. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమ్ ఇండియా ప్రారంభంలోనే పీకల్లోతు కష్టాల్లోకి జారుకుంది. గత మ్యాచ్ హీరో సంజూ శాంసన్ డకౌట్‌గా వెనుదిరిగాడు. అభిషేక్ శర్మ (4), కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (4) మరోమారు విఫలం కావడంతో భారత్ 15 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ దశలో తిలక్ వర్మ (20), అక్షర్ పటేల్ (27)లు జాగ్రత్తగా ఇన్నింగ్స్‌ను నిర్మించినా.. కీలక సమయంలో వీరిద్దరూ ఔటయ్యారు. ఐదో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన హార్దిక్ పాండ్య క్రీజులో నిలుదొక్కుకోవడంతో భారత్ ఆమాత్రం స్కోరైనా చేసింది. రింకు సింగ్ (9) మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోలేకపోయాడు. దీంతో భారత్ 124 పరుగులకే పరిమితం అయింది. దక్షిణాఫ్రికా బౌలర్లలో జాన్‌సెన్, కొయెట్జీ, సైమ్‌లేన్, మార్క్రమ్, పీటర్ తలో వికెట్ తీశారు.

# కోహ్లీతో కలిసి బ్యాటింగ్ చేయాలనుంది

## నవీనుల్ హక్




భారత మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ, అఫ్గానిస్థాన్ బౌలర్ నవీనుల్ హక్ మధ్య జరిగిన వాగ్వాదం ఐపీఎల్‌లో అత్యంత వివాదాస్పదంగా మారిన సంగతి తెలిసిందే. ముంబయితో జరిగిన మ్యాచ్‌లో విరాట్ తక్కువ స్కోరుకే ఔటైనప్పుడు నవీనుల్ హక్ 'మ్యాంగో' పోస్టు పెట్టాడు. అది కూడా విరాట్ అభిమానుల్లో ఆగ్రహం తెప్పించింది. అయితే, గత వన్డే ప్రపంచ కప్ సమయంలో వారిద్దరూ కలిసి మాట్లాడుకుంటున్న వీడియోలు వైరల్‌గా మారాయి. తమ మధ్య జరిగిన ఘటనకు అక్కడితో ఫుల్‌స్టాప్ పెట్టినట్లైంది. ఇప్పుడు మరోసారి నవీనుల్ హక్ వార్తల్లో నిలిచాడు. లఖ్‌నవూ రిటైన్ జాబితాలో అతడికి చోటు దక్కలేదు. దీంతో మెగా వేలంలో తన పేరును నమోదు చేసుకున్నాడు. ఒకవేళ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తీసుకుంటే.. వెళ్తావా? లేదా? అనే ప్రశ్నలు నవీనుల్ హక్‌కు ఎదురయ్యాయి. కోహ్లీతో బ్యాటింగ్ లేదా బౌలింగ్ చేయాలనుందా? అనే ప్రశ్నకూ సమాధానం ఇచ్చాడు. "నేను కోహ్లీకి బౌలింగ్ చేశా. ఇక అతడితో కలిసి బ్యాటింగ్ చేయడాన్ని ఎంచుకుంటా" అని వెల్లడించాడు. దీంతో కోహ్లీతో తనకెలాంటి సమస్యలు లేవని చెప్పకనే చెప్పాడు. మరి ఆర్సీబీ నవీనుల్ హక్‌ను వేలంలో తీసుకుంటుందో ? లేదో చూడాలి. నవంబర్ 24, 25 తేదీల్లో మెగా వేలం జరగనుంది. అఫ్గానిస్థాన్‌కు చెందిన 29 మంది ప్లేయర్లు మెగా వేలంలో తమ పేర్లను నమోదు చేసుకున్నారు.

# ఛాంపియన్స్ ట్రోఫీ ఈవెంట్ క్యాన్సిల్




పాకిస్తాన్ వేదికగా వచ్చే ఏడాది జరగనున్న ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా లాహోర్‌లో నేడు(సోమవారం) జరగాల్సిన కార్యక్రమాన్ని ఐసీసీ రద్దు చేసింది. టోర్నమెంట్ షెడ్యూల్ విషయంలో ఏకాభిప్రాయం రాకపోవడం, ఇండియా పాకిస్తాన్ పర్యటనకు నో చెప్పడంతో 8 జట్లు పాల్గొనే టోర్నమెంట్ నిర్వహణలో సందిగ్ధం నెలకొంది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 19 నుంచి మార్చ్ 19 వరకు ఈ టోర్నీ జరగాల్సి ఉ ంది. నేడు(సోమవారం) జరగాల్సిన షెడ్యూల్ రిలీజ్, వంద రోజుల కౌంట్ డౌన్ ఈవెంట్ రద్దయింది. భారత్ పాకిస్తాన్ లో పర్యటనకు 'నో' చెప్పడంతో షెడ్యూల్ అంశమై పాకిస్తాన్, టోర్నీలో పాల్గొనే జట్లతో చర్చిస్తున్నట్లు ఐసీసీ వర్గాలు తెలిపాయి. 'షెడ్యూల్ ఇంకా కన్ఫార్మ్ కాలేదు. ఆతిథ్య జట్టు, టోర్నీలో పాల్గొనే దేశాలతో షెడ్యూల్ గురించి మాట్లాడుతున్నాం. చర్చలు ముగిసిన తర్వాత షెడ్యూల్ ఎప్పుడు అన్నది వెల్లడిస్తామని ఐసీసీ అధికారి తెలిపారు. లాహోర్‌లో దట్టమైన పొగమంచు, భారత్ పాక్ పర్యటనకు 'నో' చెప్పడం వంటి అంశాలతో ఈవెంట్ రద్దయినట్లు తెలుస్తోంది. పీసీబీ చైర్మన్ మోసిన్ నఖ్వీ మాట్లాడుతూ.. భారత్ ఈ అంశమై ఎలాంటి రాతపూర్వక లేఖ ఇవ్వలేదన్నాడు. హైబ్రిడ్ మోడల్ గురించి మాట్లాడేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపాడు. తొలుత షెడ్యూల్ చేసిన ప్రకారం భారత్ బంగ్లాదేశ్‌తో ఫిబ్రవరి 20న, న్యూజిలాండ్‌తో 23న, పాకిస్తాన్ మార్చి 1న తలపడాల్సి ఉంది. ఈ మూడు మ్యాచ్‌లకు లాహోర్‌ను వేదికగా ఎంచుకున్నారు.




# టీ20 క్రికెట్‌లో ఫిల్‌సాల్ట్ అద్భుత రికార్డు

ఇంగ్లండ్ బ్యాటర్ ఫిల్ సాల్ట్ అద్భుత శతకంతో వెస్టిండీస్‌పై మెరిశాడు. 53 బంతుల్లోనే సెంచరీ సాధించి ఇంగ్లండ్‌ను గెలిపించాడు. తొలుత బ్యాటింగ్ చేసిన విండీస్ 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 182 పరుగులు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనలో ఇంగ్లండ్ కేవలం రెండు వికెట్లను మాత్రమే కోల్పోయి 16.5 ఓవర్లలో విజయం సాధించింది. ఓపెనర్ విల్ జాక్స్ (17)తో కలిసి తొలి వికెట్‌కు ఫిల్ సాల్ట్ (103లి: 54 బంతుల్లో 9 ఫోర్లు, 6 సిక్స్‌లు) 73 పరుగులు జోడించాడు. అయితే, జాక్స్‌తోపాటు కెప్టెన్ జోస్ బట్లర్ (0) వెనువెంటనే ఔట్ చేయడం మినహా విండీస్‌కు మరే సంతోషం దక్కలేదు. జాకబ్ బెతెల్ (58లి)తో కలిసి మూడో వికెట్‌కు 107 పరుగులు జోడించిన సాల్ట్ ఇంగ్లండ్‌ను విజయతీరాలకు చేర్చాడు. దీంతో ఐదు టీ20ల సిరీస్‌లో ఇంగ్లండ్ 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. టీ20 కెరీర్‌లో ఫిల్ సాల్ట్ మూడో సెంచరీ బాదాడు. అయితే, ఈ మూడు సెంచరీలూ వెస్టిండీస్‌పైనే చేయడం విశేషం. ఇలా పొట్టి ఫార్మాట్‌లో అన్ని సెంచరీలను ఒకే జట్టుపై సాధించిన ఏకైక బ్యాటర్‌గా నిలిచాడు. ఇప్పటి వరకు 34 అంతర్జాతీయ టీ20 మ్యాచ్‌లే ఆడిన సాల్ట్ మూడు సెంచరీలు, మూడు హాఫ్ సెంచరీలు సాధించాడు. అతడి అత్యధిక వ్యక్తిగత స్కోరు 119 పరుగులు. వరుసగా రెండు మ్యాచుల్లోనూ సెంచరీలు సాధించిన బ్యాటర్ల జాబితాలోనూ ఉన్నాడు. విండీస్‌పై 2023 డిసెంబర్ 16, డిసెంబర్ 19న జరిగిన రెండు టీ20ల్లో సెంచరీలు చేశాడు. ఆస్ట్రేలియా ఆటగాడు గ్లెన్ మాక్స్‌వెల్ (భారత్‌పై), విండీస్ బ్యాటర్ ఇవిన్ లూయిస్ (భారత్‌పై), యూఏఈ ప్లేయర్ మహ్మద్ వసీమ్ (ఐర్లాండ్‌పై), సెర్బియా ఆటగాడు లెస్లీ డన్బార్ (బల్గేరియాపై) ఒకే జట్టుపై రెండేసి శతకాలు సాధించారు.

# టెస్ట్ జట్టుకు కోచ్ మార్పు ప్రచారం నిజం కాకపోవచ్చు : ఆకాశ్ చోప్రా




ఆస్ట్రేలియా పర్యటనలో భారత జట్టు విఫలమైతే బీసీసీఐ జట్టుకు ఫార్మాట్లను బట్టి కోచ్‌లను నియమిస్తుందనే ప్రచారం జోరందుకొంది. దీనిపై మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా స్పందించాడు. అతడు తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడుతూ " బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో భారత్ జట్టు విఫలమైతే కోచ్‌గా గౌతం గంభీర్ (%+ఖఝఖఎ +ఖఎఎ-ష్ఱఅతీ%)ను మార్చేస్తారని ప్రచారం జరుగుతోంది. అది పూర్తిగా పుకారే అని నేను అనుకొంటున్నాను. ఫార్మాట్ల ఆధారంగా కోచ్‌లను నియమిస్తారని చెప్పడం తొందరపాటే అవుతుంది. తప్పుడు ఉ ద్దేశాలతోనే ఇలాంటి ప్రచారాలు చేపడతారు. గంభీర్ హెడ్‌కోచ్‌గా ఇప్పుడే బాధ్యతలు చేపట్టాడు. అలాంటప్పుడు ఆటగాళ్లు బాగా ఆడకపోతే కోచ్ తొలగించడం అనే జరగదు. అది పద్ధతి కాదు. గంభీర్ అడిగినవి మొత్తం బీసీసీఐ సమకూర్చింది. గతంలో అతడే జట్టుకు భారతీయ కోచ్‌లు ఉండాలని చెప్పాడు. కానీ, తాను మాత్రం రేయాన్, మోర్కెల్‌ను అడిగాడు. యాజమాన్యం అంగీకరించింది. శ్రీలంక సిరీస్‌కు సీనియర్లను అడిగాడు.. బీసీసీఐ ఓకే అంది. పిచ్‌ల తయారీలో కూడా స్వేచ్ఛను ఇచ్చింది. ఇంత జరిగాక గంభీర్ కచ్చితంగా ఫలితాలకు బాధ్యత తీసుకోవాల్సి ఉంటుంది" అని పేర్కొన్నాడు. ఇటీవల న్యూజిలాండ్‌తో టెస్ట్ సిరీస్‌ను భారత్ ఓడిపోయింది. దీంతో గౌతం గంభీర్‌పై విమర్శలు వెల్లువెత్తాయి. తాజా ఓ హిందీ పత్రిక బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో భారత్ ఓటమి పాలైతే.. గంభీర్‌ను టెస్ట్ జట్టు కోచ్‌గా తొలగిస్తారని పేర్కొంది. ప్రస్తుత నేషనల్ క్రికెట్ అకాడమీ హెడ్ వీవీఎస్ లక్ష్మణ్‌కు ఆ బాధ్యతలు అప్పగిస్తారని పేర్కొంది. ప్రస్తుతం అతడు దక్షిణాఫ్రికా పర్యటనలో ఉన్న టీ20 జట్టుకు స్టాండ్ ఇన్ కోచ్‌గా వ్యవహరిస్తున్నాడు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
Roaming News





## పాయల్ పాప సైలెంట్ అయ్యిపోయిందేంటబ్బా..!

ఆర్‌ఎక్స్ 100 లో తన అందాలతో కవ్వించింది పాయల్. ముఖ్యంగా రొమాంటిక్ సీన్స్ లో రెచ్చిపోయి నటించింది. ఇక ఈ అమ్మడు వరుసగా లు చేస్తూ దూసుకుపోయింది. ఎన్టీఆర్: కథానాయకుడు లోనూ నటించింది. ఒకే ఒక్క తో ఓవర్ నైట్ లో స్టార్ అయిన భామ పాయల్ రాజ్ పుత్. ఆర్ ఎక్స్ 100 తో హీరోయిన్ గా పరిచయం అయ్యింది పాయల్ రాజ్ పుత్ . తొలి తోనే హిట్ అందుకుంది ఈ అమ్మడు. అంతే కాదు ఆర్‌ఎక్స్ 100 లో తన అందాలతో కవ్వించింది పాయల్. ముఖ్యంగా రొమాంటిక్ సీన్స్ లో రెచ్చిపోయి నటించింది. ఇక ఈ అమ్మడు వరుసగా లు చేస్తూ దూసుకుపోయింది. ఎన్టీఆర్: కథానాయకుడు లోనూ నటించింది. లవ్, వెంకీ మామా, డిస్కో రాజా, అనగనగా ఓ అతిథి, జిన్నా ఇలా వరుసగా లు చేసింది. కానీ ఆశించిన స్థాయిలో సక్సెస్ అందుకోలేకపోయింది ఈ ముద్దుగుమ్మ. లతో పాటు వెబ్ సిరీస్ ల్లోనూ నటించి మెప్పించింది ఈ ముద్దుగుమ్మ. చివరిగా మంగళవారం తో హిట్ అందుకుంది ఈ ముద్దుగుమ్మ. కానీ స్టార్ హీరోయిన్ హోదాను అందుకోలేకపోయింది. అంతే కాదు ఇప్పుడు ఈ ముద్దుగుమ్మ అవకాశాలు కూడా అందుకోలేకపోతోంది. ప్రస్తుతం పాయల్ చేతిలో చెప్పుకోదగ్గ లు లేవు. దాంతో సోషల్ మీడియాతో అభిమానులను ఆకట్టుకుంటుంది ఈ వయ్యారి భామ. సోషల్ మీడియాలో ఓ రేంజ్ లో అందాలు ఆరబోస్తూ నెటిజన్స్ ను కవ్విస్తుంది ఈ కుర్రది.

## కేతిక వయ్యారాల వల..

సోషల్ మీడియా పుణ్యమా అని సినీరంగంలోకి అడుగుపెట్టింది ఓ ముద్దుగుమ్మ. తొలి చిత్రంతోనే అందం, అభినయంతో కవ్వించింది. ఇప్పటివరకు ఈ ముద్దుగుమ్మ సరైన బ్రేక్ కూడా అందుకోలేదు. కానీ తెలుగు సినీరంగంలో మాత్రం వరుస ఆఫర్స్ అందుకుంటూ తక్కువ సమయంలోనే ఫాలోయింగ్ సొంతం చేసుకుంది. కేతిక శర్మ.. ఈ ముద్దుగుమ్మకు సోషల్ మీడియాలో విపరీతమైన క్రేజ్ ఉంది. షార్ట్స్ ఫిల్మ్స్, రీల్స్ ద్వారా నెట్టింట ఫేమస్ అయిన ఈ బ్యూటీకి ల్లో ఆఫర్స్ వచ్చాయి. చేతినిండా లతో క్షణం తీరిక లేకుండా గడిపింది. డైనమిక్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ తనయుడు ఆకాష్ సరసన రొమాంటిక్ తో తెలుగు తెరకు కథానాయికగా పరిచయమైంది. 2021లో విడుదలైన ఈ మూవీకి మిక్స్డ్ టాక్ అందుకుంది. ఆ తర్వాత లక్ష్య, రంగ రంగ వైభవంగా, బ్రో చిత్రాలతో అలరించింది. ఈ అమ్మాడికి తెలుగులో వరుస ఆఫర్స్ వచ్చాయి.. కానీ ఇప్పటివరకు సరైన బ్రేక్ మాత్రం అందుకోలేదు. చివరిసారిగా బ్రో చిత్రంలో కనిపించిన ఈ ముద్దుగుమ్మ చేతిలో ఇప్పుడు ఒక్క కూడా లేనట్లు తెలుస్తోంది. అయితే నెట్టింట మాత్రం రచ్చ చేస్తోంది. ఎప్పటికప్పుడు లేటేస్ట్ ఫోటోస్ షేర్ చేస్తుంది. తాజాగా లంగావోణిలో అచ్చం పల్లెటూరి అమ్మాయిగా కనిపిస్తూ అట్రాక్ట్ చేస్తుంది. ఓర చూపులతో కవ్విస్తూ కట్టిపడేస్తోంది ఈ ముదుగుమ్మ. ప్రస్తుతం ఈ బ్యూటీ ఫోటోస్ వైరల్ గా మారాయి.



ఒక్క తో ఓవర్ నైట్ స్టార్ గా ఎదిగింది తరువాత వరుస విజయాలతో హ్యాట్రిక్ పూర్తి చేసింది. కాకపోతే ఎంత వేగంగా ఎదిగిందో అంతే వేగంగా పడిపోయింది ఈ ముద్దగుమ్మ. ఉప్పెన మూవీ ఒక సంచలనం. కొత్త దర్శకుడు బుచ్చిబాబు సాన మెగా హీరో వైష్ణవ్ తేజ్ ని పరిచయం చేస్తూ ఉప్పెన తెరకెక్కించాడు. ఒక్క తో ఓవర్ నైట్ స్టార్ గా ఎదిగింది తరువాత వరుస విజయాలతో హ్యాట్రిక్ పూర్తి చేసింది. కాకపోతే ఎంత వేగంగా ఎదిగిందో అంతే వేగంగా పడిపోయింది ఈ ముద్దగుమ్మ. ఉప్పెన మూవీ ఒక సంచలనం. కొత్త దర్శకుడు బుచ్చిబాబు సాన మెగా హీరో వైష్ణవ్ తేజ్ ని పరిచయం చేస్తూ ఉప్పెన తెరకెక్కించాడు. యూత్‌ఫుల్ ఎమోషనల్ లవ్ డ్రామాగా తెరకెక్కిన ఉ

## స్టైలిష్ లుక్‌లో అదుర్స్ అనిపిస్తోన్న కృతి శెట్టి

ప్పెన బ్లాక్ బస్టర్ హిట్ కొట్టింది. ఆ సక్సెస్ లో హీరోయిన్ కృతి శెట్టి పాత్ర ఎంతగానో ఉంది. కాలేజ్ గర్ల్ గా కృతి శెట్టి గ్లామర్ కుర్రాళ్లను కట్టి పడేసింది. అప్పట్లో యువత ఆమె మాయలో పడిపోయారు. చిన్న గా విడుదలైన ఉప్పెన పెద్ద విజయం సాధించింది. అప్పట్లో హ్యాట్రిక్ పూర్తి చేసి గోల్డెన్ లెగ్ ఇమేజ్ సొంతం చేసుకుంది. ఈ వరుస విజయాలు నేపథ్యంలో రెమ్యూనరేషన్ పెంచేసింది.అయినప్పటికీ మేకర్స్ ఆమెతో లు చేసేందుకు ఆసక్తి చూపారు. అయితే బంగార్రాజు తర్వాత ఆమెకు హిట్ లేదు. వరుస చిత్రాలు డిజాస్టర్స్ అయ్యాయి. మలయాళ, తమిళ భాషల్లో ఒకటి రెండు ఆఫర్స్ ఉన్నాయి కానీ ఎలాగైనా తెలుగులో నిలదొక్కుకోవాలని అమ్మడు ప్లాన్. శ్రీలీల కూడా వరుస ప్లాప్స్ తో డీలా పడింది. ఈ క్రమంలో నిర్మాతలకు కృతి శెట్టి బంపర్ ఆఫర్ ఇచ్చిందట గతంలో రూ. 2 కోట్లు డిమాండ్ చేసిన కృతి శెట్టి కోటి, కోటిన్నర ఇచ్చినా ఓకే అంటుందట.



Printed, published and owened by GOTTIPARTHI MADHURI, printed at MADHURI OFFSET PRINTERS H.NO 3-133, BC colony yadagirigutta, dist : Yadadri Buvanagiri pin : 508115, Ts Publictions at Madhuri publications. Editor : GOTTIPARTHI BHASKER. RNA TELTEL /2021/80986